# పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- వలస వచ్చే వారిని నమ్మవద్దు
- అండగా ఉంటా.. అభివృద్ధి చేస్తా..
- జుక్కల్ ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్‌షిండే
- మద్నూర్ మండలంలో ఎన్నికల ప్రచారం



పెద్ద తడ్గూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

మద్నూర్, నవంబర్ 2: 'పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి.. వలస వచ్చే వారిని నమ్మవద్దు.. మీకు అండగా ఉంటా.. అభివృద్ధి చేస్తా..' అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్‌షిండే అన్నారు. మండలంలోని పెద్దతడ్గూర్, ఖరగ్, చిన్నతడ్గూర్, అంతాపూర్, ధన్నూర్, సోమూర్ గ్రామాల్లో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎవరో వచ్చి ఏదో చేబుతారని, దశాబ్దాలుగా పాలించిన వారిని మనం చూశామని, ఏం చేశారో తెలుసన్నారు. తెలంగాణ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చెపట్టిందని తెలిపారు. తాము చేసిన పనులు మీ కండ్ల ముందర ఉన్నాయని, మరికొన్ని చేయాల్సి ఉందన్నారు. మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే వాటిని పూర్తి చేస్తానని తెలిపారు. మరోసారి తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛను దశలవారీగా రూ.5వేలు, దివ్యాంగులకు రూ.ఆరు వేలు, రైతుబంధు దశలవారీగా ఎకరానికి రూ.15వేలకు పెంచుతామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీకి సీఎం కేసీఆర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలిపారు. రైతుబీమా రూ.5 లక్షలు అందజేస్తున్నామని, వాటికి సంబంధించిన ప్రీమియం ఒక్కొక్కరికి ఏడాదికి రూ.4వేలను ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. రోడ్లు అప్పుడు, ఇప్పుడు ఎలా ఉన్నాయో ఆలోచించాలని తెలిపారు. రూ.11వందలు ఉన్న సిలిండర్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రూ.400కు అందిస్తామన్నారు. గృహలక్ష్మి ద్వారా ఇంటి నిర్మాణం కోసం రూ.మూడు లక్షలు అందజేస్తామని.. అందరూ ఆలోచించి కారు గుర్తుకు ఓటేసి మరోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించి, కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని కోరారు. గ్రామాల్లో షిండేకు మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ప్రచారంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బన్సీపటేల్, సొసైటీ చైర్మన్ శ్రీనూపటేల్, మాజీ జడ్పీటీసీ బస్వరాజ్‌పటేల్, సర్పంచుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దరాస్ సురేశ్, గఫార్, ఆత్మ కమిటీ చైర్మన్ కొండా గంగాధర్, సొసైటీ మాజీ చైర్మన్ పాకల విజయ్‌కుమార్, నాయకులు కాశీనాథ్ పటేల్, శ్రీనివాస్, భుమయ్య, పాండురంగ్‌పాటిల్, శంకర్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ప్రచార సభకు హాజరైన ప్రజలు



ఎమ్మెల్యే హన్మంత్‌షిండేకు హారతి ఇస్తున్న మహిళ

## నామినేషన్లకు తహసీల్ కార్యాలయం సిద్ధం



మద్నూర్‌లోని తహసీల్ కార్యాలయం

నిజాంసాగర్, నవంబర్ 2: జుక్కల్ నియోజకవర్గంలోని మద్నూర్ మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం నామినేషన్ల ప్రక్రియ కోసం ముస్తాబైంది. శుక్రవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్నది. దీంతో తహసీల్ కార్యాలయంలో నామినేషన్లు వేసేందుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జుక్కల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మను చౌదరి తెలిపారు. నేటి నుంచి పదో తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తామని అన్నారు. 13వ తేదీన నామినేషన్ల పరిశీలన, 15వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. నవంబర్ 30వ తేదీన పోలింగ్ నిర్వహించి, డిసెంబర్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. అందుకు తగిన విధంగా అన్ని ఏర్పాట్లు చేశామని రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## ఓటర్లకు సౌకర్యాలు కల్పించాలి

**పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో వెంకటేశ్వర్**



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో వెంకటేశ్వర్

పిట్లం, నవంబర్ 2: మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు తగిన సౌకర్యాలు కల్పించాలని ఎంపీడీవో వెంకటేశ్వర్ అన్నారు. ఆయన గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు తాగునీరు, విద్యుత్, ర్యాంప్, ట్రైసైకిల్ సౌకర్యం కల్పించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలన్నారు. సమావేశంలో ఏపీవో శివకుమార్, పంచాయతీ కార్యదర్శులు యాదగిరి, జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీలు పక్కాగా నిర్వహించాలి

**అంతర్‌జిల్లా చెక్‌పోస్టును తనిఖీ చేసిన కామారెడ్డి, సంగారెడ్డి ఎస్పీలు**



నర్సింగ్‌పల్లి చౌరస్తా వద్ద చెక్‌పోస్టును పరిశీలిస్తున్న కామారెడ్డి, సంగారెడ్డి ఎస్పీలు సింధూశర్మ, రూపేశ్

నిజాంసాగర్, నవంబర్ 2: కామారెడ్డి-సంగారెడ్డి జిల్లాల సరిహద్దులో నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్‌రావ్‌పల్లి చౌరస్తా సమీపంలో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధూశర్మ, సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేశ్, బాన్సువాడ డీఎస్పీ జగన్నాథరెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడారు. పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని, ప్రతి వాహనాన్నీ తనిఖీ చేయాలని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో చెక్‌పోస్టు వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా తరలించే డబ్బు, మద్యం స్వాధీనం చేసుకోవాలని వారు సూచించారు. వారి వెంట రూరల్ సీఐ మురళి, నిజాంసాగర్ ఎస్సై రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## 'అధైర్యపడొద్దు.. అండగా ఉంటా..'



మాట్లాడుతున్న ఎమ్మెల్యే షిండే

నిజాంసాగర్, నవంబర్ 2: మండలంలోని నర్సింగ్‌రావ్‌పల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గైని విఠల్‌ను ఎమ్మెల్యే హన్మంత్‌షిండే పరామర్శించారు. ఇటీవల ఆయనకు గుండెపోటు రావడంతో శస్త్ర చికిత్స చేయించుకొని ఆయన రెండు రోజుల క్రితం ఇంటికి వచ్చాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే హన్మంత్‌షిండే.. విఠల్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. అధైర్యపడొద్దని అండగా ఉంటానని భరోసా కల్పించారు. సీనియర్ నాయకుడు దుర్గారెడ్డి, వైస్ ఎంపీపీ మనోహర్, సర్పంచులు సాయిలు, రమేశ్, నాయకులు వెంకటేశం, ప్రవీణ్, గౌరయ్య, విఠల్‌గౌడ్, విఠల్ రెడ్డి, రాంరెడ్డి ఉన్నారు.

### నేడు పెద్దకొడప్‌గల్ మండలంలో

## ఎమ్మెల్యే షిండే ఎన్నికల ప్రచారం

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 2: ఎమ్మెల్యే హన్మంత్‌షిండే పెద్దకొడప్‌గల్ మండలంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి గురువారం తెలిపారు. మండలంలోని బేగంపూర్, కాస్లాబాద్, వడ్లం, పెద్ద దేవీసింగ్ తండా, కుబ్యానాయక్ తండా, కాటేపల్లి, కాటేపల్లి తండా, అల్లాపూర్, పారడ్‌పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం కొనసాగుతుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మెల్యేగా షిండేను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ సీఈవో నర్సింహారెడ్డి

పిట్లం, నవంబర్ 2: పిట్లం మండలంలోని కారేగాం సహకార సంఘ పరిధిలో ఉన్న కంబాపూర్‌లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ సీఈవో నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విండో పరిధిలోని రైతులు కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకురావాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. కార్యక్రమంలో సహకార సంఘం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### ఆశాజనకంగా

## పప్పు దినుసుల సాగు

డోంగ్లీ, నవంబర్ 2: మండలంలో రైతులు సాగుచేస్తున్న మినుము, శనగ, కంది పంటలు ఆశాజనకంగా ఉన్నాయి. మండల రైతులు యాసంగిలో ఎక్కువ విస్తీర్ణంలో పప్పు దినుసులను సాగు చేస్తారు.



రైతులు సాగుచేస్తున్న మినుము